# బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు

- పార్టీలో చేరిన కుల సంఘాలు, వివిధ పార్టీల నాయకులు
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



చేపూర్‌లో జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ కుల సంఘాల మహిళలు

ఆర్మూర్, నవంబర్22: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం ఆర్మూర్ పట్టణానికి చెందిన పలువురు మైనార్టీ యువకులు, ఆర్మూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో జీవన్‌రెడ్డి పర్యటించగా జీవన్‌రెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బొబ్బిలి అనిల్‌కుమార్, చేపూర్ గ్రామానికి చెందిన రజక సంఘం సభ్యులు, గౌడ సంఘ సభ్యులు, ఎస్సీ మాదిగ సంఘం, ఎస్సీ మాల సంఘం సభ్యులు, గంగపుత్ర సంఘం సభ్యులు, మేదరి సంఘం సభ్యులు, ఆదివాసీ నాయకపోడ్ సంఘం సభ్యులు, గురడి రెడ్డి సంఘం సభ్యులు జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తామంతా రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులమై బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతూ బీఆర్‌ఎస్‌లో చేరినట్లు వారు ప్రకటించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని జీవన్‌రెడ్డి కోరారు.

**కాంగ్రెస్, బీజేపీ పార్టీల యూత్ నాయకులు**

మాక్లూర్, నవంబర్ 22: మండలంలోని కల్లెడి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల యూత్ నాయకులు ఆర్మూర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి సమక్షంలో చేరారు. వారికి జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యూత్ నాయకులు ప్రశాంత్, మణికంఠ, అభిలాశ్, హర్షిత్, సునీల్, ప్రశాంత్, రాకేశ్, ఇలియాస్, సేఫాన్, రాకేశ్, శ్రీకాంత్ మండల బీఆర్‌ఎస్ నాయకుడు వినోద్ ఆధ్వర్యంలో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కల్లెడి బీజేపీ, కాంగ్రెస్ యూత్ నాయకులు



ఆర్మూర్ పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

# ఆర్మూర్ అభివృద్ధికి మరింత శ్రమిస్తా

- కారు గుర్తుకు ఓటు వేయండి
- ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

ఆర్మూర్, నవంబర్22: ఆర్మూర్ అభివృద్ధికి మరింత శ్రమిస్తానని, కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి కోరారు. ఆర్మూర్ పట్టణంలోని 11,12,30,31 వార్డుల్లో బుధవారం రాత్రి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.

నమూనా ఈవీఎంపై కారు గుర్తు మొదటి నంబర్‌లో ఉందని, దానిపై ఓటు వేసి తనను గెలిపించాలని ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులను కలుసుకోని అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కేసీఆర్ సర్కార్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, మరింత అభివృద్ధి కోసం మళ్లీ తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి కోరారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఏనాడైనా గ్రామానికైనా వచ్చారా.. అని ప్రశ్నించారు. గ్రామాల అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు.

# 'ఓటు' ప్రచార రథం ప్రారంభం



ఓటు ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి వినోద్

ఆర్మూర్‌టౌన్, నవంబర్22: పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటు ప్రచార రథాన్ని రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఓటు ఒక వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కు ఉన్న ప్రజలు తమ ఓటును తప్పకుండా వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు పట్వారి గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి పట్వారి తులసి కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, క్రాంతి గంగారెడ్డి పాల్గొన్నారు.

# మరింత అభివృద్ధి కోసం ఆదరించండి

- ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి ప్రచారం



నందిపేట్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి

నందిపేట్, నవంబర్ 22: ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన సతీమణి రజితారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం నందిపేట్‌లో ఇంటింటికీ వెళ్లి మళ్లీ బీఆర్‌ఎస్‌కే పట్టం కట్టాలని, తన భర్తను మరోమారు గెలిపించాలని కోరారు. ఆమెకు ప్రజలు నీరాజనాలు పట్టారు. ఆమె మాట్లాడుతూ ఉమ్మెడ-పంచగూడ వంతెనతో నందిపేట్ రూపురేఖలు మారాయని, ఈ వంతెనతో నందిపేట్ మండలానికి కొత్త వైభవం తెచ్చిందని, భూముల ధరలు పెరిగాయని అన్నారు. సబ్బండ వర్గాల ఆశీస్సులు ఉన్నంత కాలం బీఆర్‌ఎస్ గెలుపును ఆపడం ఎవరితరమూ కాదని, ఆర్మూర్ గడ్డపై కాంగ్రెస్, బీజేపీలకు చోటు లేదని అన్నారు. ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలకు చేటు కలుగుతుందని, ఈ పదేళ్లలో జరిగిన అభివృద్ధిపై కాంగ్రెస్, బీజేపీలకు తెలుసా అని ప్రశ్నించారు. మళ్లీ కేసీఆర్ సీఎం అయితేనే రాష్ట్రం బాగు పడుతుందని రజితారెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**మాక్లూర్ మండలంలో..**

మాక్లూర్, నవంబర్ 22: మండలంలోని మదన్‌పల్లి, మాక్లూర్, ముల్లంగి, మాదాపూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని మూడో పర్యాయం భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలను గడపగడపకూ తిరుగుతూ వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు అశోక్‌రావు, శంకర్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు అహ్మద్, ఉపసర్పంచ్ మహేశ్, బీఆర్‌ఎస్ నాయకులు శేఖర్‌రావు, రమణారావు, లక్ష్మీనారాయణ, రాజు, గంగాధర్, అబ్బన్న, భోజన్న, కరీం, సలావుద్దీన్, గోపాల్, నరేందర్ పాల్గొన్నారు.



మాక్లూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**పట్టణంలో ..**

ఆర్మూర్‌టౌన్, నవంబర్22: పట్టణంలోని 32,33 వార్డుల్లో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు సడక్ వినోద్, రాజేశ్ మాట్లాడుతూ ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మరోసారి జీవన్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరారు.

# కొనసాగుతున్న శిక్షణ తరగతులు



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్‌కుమార్

ఆర్మూర్, నవంబర్22: ఈనెల 30న నిర్వహించనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో పీవో, ఏపీవోలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు బుధవారం రెండో రోజు కొనసాగాయి. 247 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఆర్మూర్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో తిరుక్కోవెల వినోద్‌కుమార్ ఈవీఎంల నిర్వహణ. పోలింగ్ విధులపై అవగాహన కల్పించారు.